


# దేవుడు

కూచర్లపాటి స్వర్ణలత

"సరూ! సరూ!" అంటూ ఉత్సాహంగా పిలుస్తూ లోపలకువచ్చిన సుజాత హాల్లో పేపరు చదువుతుంటున్న శంకరాన్ని చూచి ఆగిపోయింది.

పేపరులోంచి తల ఎత్తి చూచిన శంకరం "హాల్లో! సుజాతగారా! ఏమిటి ప్రొద్దున్నే ఇలా వచ్చారు? రండి కూర్చోండి" అన్నాడు కుర్చీ చూపుతూ.

కూర్చుంటూ "సరోజతో పనివుండి వచ్చాను. సరోజ ఏది?" అంది లోపలకు దృష్టిసారిస్తూ.

అందుకు జవాబు వచ్చినట్లుగా పూజా మందిరంనుండి పూజ అయిన గుర్తుగా గణ గణమని గంట వినబడింది.

"మీ ప్రశ్నకు జవాబు వచ్చిందిగా! కొద్ది సేపట్లో బయటకు వస్తుంది ముందు తీర్థం, నోట్లోపోసుకోనిదే కాఫీ ఇవ్వదు సరోజ. ఆ విషయం మీకూ తెలుసుకదా! అది సరేకాని ఇవాళ మీ ముఖమేంటి అంతలా వెలిగిపోతోంది?" అన్నాడు నవ్వుతూ శంకరం.

జవాబుగా చిన్నగా నవ్వి వూరుకుంది సుజాత.

ఇంతలో చిన్నపళ్ళెంలో ప్రసాదం పెట్టుకుని హాల్లోకివచ్చిన సరోజ సుజాతను చూడగానే నవ్వుముఖంతో "ఏమిటే విశేషం? ప్రొద్దున్నే మా గృహాన్ని పావనం చేసావు" అంటూ ప్రసాదం సుజాతకు అందించింది. కళ్ళకద్దుకోకుండానే అమాంతం నోట్లోవేసుకున్న సుజాతనుచూచి "మొద్దూ! ఎన్నిసార్లు చెప్పినా ఇంతే" అని నవ్వుకుంటూ శంకరానికి కూడా ప్రసాదం ఇచ్చి "కూర్చుని ఆ మాగజైన్లు చూస్తుండవే. ఆయనకు కాఫీ ఇచ్చి ఆఫీసుకు పంపేసి వస్తాను" అంటూ హడావిడిగా లోపలకు వెళ్ళింది. వెనుకే శంకరం కూడా వెళ్ళారు.

పావుగంట తరువాత రెండు ప్లేట్లలో టిఫిన్ పెట్టుకునివచ్చి సుజాతకు ఒకటి ఇచ్చి తను ఒకటి తీసుకుని ఎదురుగా మరొక కుర్చీలో కూర్చుంది. వీళ్ళు తినటం పూర్తయిన తర్వాత తీరిగ్గా డ్రస్‌చేసుకునివచ్చిన శంకరం చేతిలో ఫైల్సు వున్నాయి. సరోజను తలుపువేసుకోమనిచెప్పి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

వీధితలుపు గడియవేసి రెండు కప్పులలో కాఫీతెచ్చి సుజాతకిచ్చి తనుతీసుకునికూర్చుంది.

కాఫీ చప్పరిస్తూ సరోజను పరిశీలనగా చూచింది సుజాత. తలంటుకున్న కురులను వదులుగా జారుముడివేసి నుదుట పెద్దకుంకుమ బొట్టుతో, నిర్మలమైన ముఖంతో పవిత్రమైన గృహిణిలా, కనబడింది సరోజ.

కాని సరోజ చేసేపూజలవీ అర్థరహితంగా కనబడతాయి తనకు. ఆ విషయంలోనే ఎన్నోసార్లు వాదించుకుంటారు.

"సరూ! ఆమట్టి విగ్రహాలలో ఏముందనే పూజలుచేస్తావు? వాటివల్ల నీకుకలిగే ప్రయోజనమేమిటి" అంది సుజాత.


"సుజా! అంత తేలిగ్గా మాట్లాడకు. మనము చేసేపనులన్నీ ఫలితాన్ని ఆశించే చేస్తున్నామా? నిజమైన భగవదారాధన అంటే ఫలితంతో పనిలేక నిర్మలహృదయంతో, ఏకాగ్రతగా తన ఆత్మను తెలియగోరి భగవత్ సాక్షాత్కారం కోసం, దైవాన్ని ఆరాధించడం".

"అయితే మరి ఆత్మను తెలుసుకొనకోరి, భగవంతుని నిర్మలచిత్తంతో ప్రార్థించాలను కున్నప్పుడు విగ్రహాలను పూజించడందేనికి? విగ్రహాల అవసరంలేక మనసులోనే ధ్యానించుకోవచ్చుగా?" అంది సుజాత.

"అది ఎంతో శక్తిసంపన్నులకుకాని లభ్యమవదు. మొదట మనసు నిలకడగావుండాలంటే విగ్రహాలతోనే మొదలుపెట్టాలి. మనసుకు ఏకాగ్రత కుదరటానికి ఏదోఒక వస్తువుముందు మనసు లగ్నంకావాలి. విగ్రహాలను చూడగానే మనకు భయం భక్తికలుగుతాయి. అలాతక్కువతోనే సాధన మొదలుపెట్టాలి. క్రమంగా ఆత్మశక్తి పెరిగేకొలది, ధ్యానమాత్రంలోనే విగ్రహాల అవసరంలేక దైవమందు మనసు లగ్నమవుతుంది. దీనినే 'మెడిటేషన్' అంటారు".

"ఏమోనే! అసలు నాకు దేవుడున్నాడంటే నమ్మకం కుదరదు. నాకు దేవుడిమీదకన్నా రోజురోజుకు వైజ్ఞానికంగా పురోగమిస్తున్న

సుజాత మీద సరోజ ప్రభావం చాలాపడింది తన సిద్ధాంతాలు తనకు వున్నా సరోజ మాటలు కూడా మనసుకు పట్టించుకుని బాగా ఆలోచించేది. సుజాతది ఉద్వేగ ప్రకృతి ప్రతి చిన్నదానికి అమితంగా బాధపడుతూ వుండేది. సుజాతకు సరోజను చూస్తే ఆశ్చర్యంగా వుండేది.



మానవమేధస్సునందే నమ్మకం ఎక్కువ" అంది సుజాత.

"సుజా! ఇక్కడ నీకు ఒకవిషయంచెప్పాలి. ఈ ప్రపంచంలో సమస్తంఅంటే, భూమి, నీరు, వాయువు, ఆకాశం, పర్వతాలు, జని జాలు, వృక్షాలు, పశుపక్ష్యాదులు, క్రిమికీటకాలు మృగాలు, మానవులు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, నవగ్రహాలు, చేతనస్థితిలోవున్న ఆకర్షణశక్తి, ఆలోచనాశక్తి, మనిషిలోవున్న మనస్సు, బుద్ధి, ఇంకా మనకంటికి కనబడని ప్రపంచం అంతా వేరువేరుగా కనబడినప్పటికీ ఒకేఒక అవిభక్తమైన ఏకపదార్థరాశి అని ఉపనిషత్తులలో చెప్పారు. బయటకు జడపదార్థంలా కనపడుతున్న అణువులో అనంతమైన శక్తి ఇమిడివుంది. మానవశరీరాలన్నీ ఒకేరకమైన జీవకణముల సముదాయం. ఒక మనిషి రక్తం, గుండె, అవయవాలు, జాతి, మత, కుల, రంగుల భేదంలేకుండా ఇతర మనుష్యుల ప్రాణరక్షణకు వుపయోగపడుతున్నాయి కదా? ఇదంతా ఏకపదార్థరాశి సిద్ధాంతానికి మూలము.

బంగారం నుండి నగలు, ప్రత్తినుండి వస్త్రములు, మట్టినుండి కుండలు ఏ విధంగా తయారు కాబడినవో, ఈ ఏక పదార్థరాశి అయిన విశ్వం కూడా ఒక మూలకారణం. ఒక అద్భుతమైన శక్తినుండి ఉత్పన్నమైంది. ఆ శక్తి పేరే దేవుడు. నీవు అన్నావే 'మానవ మేధ' అది కూడా ఏక పదార్థరాశి యందలి ఒక భాగం.

నామ, రూపరహితమయిన ఒక అనిర్వచనమైన మహాశక్తి ముందు ఎంతటి మానవ మేధస్సు అయినా తలవంచక తప్పదు".

"అబ్బ! పెద్ద లెక్చరు దంచావే బాబూ! దేవుడు గురించి తీరిగ్గా తర్వాత వాదించుకుందాముగాని శుభవార్త చెప్పాలని వస్తే నీ లెక్చరుతో అదరకొట్టేశావు" అంది సుజాత.

"మరి ముందే చెప్పావు కాదేం! నీవే ఎత్తావు ముందు ఈ టాపిక్ గురించి. సరే ఇంతకూ ఏమిటా శుభవార్త? కారణంలేకుండా అంత త్వరగా విద్రమంచం దిగిరావు. చెప్పు" అంది ఆత్రంగా సరోజ.

సంతోషం తాలూకు సెగలు లోపల నుండి చిమ్ముకొస్తుంటే తల మునకలు అవుతూ చెప్పింది సుజాత. "ఇంకో ఏడాదికి కాని రాడనుకున్న బావ ముచ్చటగా మూడునెలలలో ఇండియా రాబోతున్నాడు."

"కంగ్రాట్స్ సుజా! అయితే త్వరలోనే అల్లరి సుజాకూడ శ్రీమతిగా మారబోతుందన్న మాట" అంటూ సంతోషించింది సరోజ.

"ఈ సంతోషవార్తను నీతో పంచుకుందామనే వుదయాన్నే వచ్చాను. రోజూ అయితే ఈ పాటికి ఇంకా ప్రక్కమీదే దొర్లుతూవుండే దాన్ని" అంటూ జాకెట్‌లో నుంచి ఉత్తరం తీసి సరోజ కందించింది.

తమాషాగా కళ్ళెగరేస్తూ "అందులో ఏం రహస్యాలున్నాయో, ఏమో నేనెలా చదివేది" అంది అమాయకత నటిస్తూ ఉత్తరం అందుకుని.

"చాల్లేవే రోజూ! అక్కడికి నా ఉత్తరాలేవీ తమరు చదవనట్టు. నీకు తెలియని రహస్యా లేమున్నాయి? వున్నా మనిద్దరి మధ్యా దాప రికం లేదు కదా చదువు" అంది కోపంగా సుజాత.

నవ్వుకుంటూ ఉత్తరంలో లీనమయింది సరోజ.

'నా ప్రియాతిప్రియమైన సుజా!

నీకొక శుభవార్త. అనుకున్న టైముకు 8 నెలలు ముందుగా ఇండియా రాగల అవకాశం వచ్చింది. ఇంకో ఏడాది దాకా నిన్ను చూడలే నేమో అనుకుని మనసుకు పగ్గాలు వేసిన నేను ఈ అవకాశం రాగానే నిన్ను ఎంతట చూస్తానా అని తహతహలాడుతున్నాను. నా కలల్లోకి వచ్చి నన్ను ఏడిపించినందుకు శిక్ష ఏమిటో తెలుసా? ఊహూఁ చెప్పను. ఆ శిక్ష నీవు స్వయంగా అనుభవించాలి. సుజా! నిన్ను వదిలి ఈ మూడు సంవత్సరాలు ఎలా గడిపానా అని నాకే ఆశ్చర్యంగా వుంది. ఇంక త్వొందర లోనే మనం కలుసుకోబోతున్నాం అనుకుంటే నా మనసు ఇప్పటినుండే రెక్కలు కట్టుకుని నీ ముందు వాలుతోంది. సుజా! అత్తయ్య, మామయ్య ఎలా వున్నారు. నన్ను ఇంతవాడ్ని చేసి, నా అభివృద్ధికి పాటుపడిన వారిద్దరి జీవితాలు మన సమక్షంలో హాయిగా, ప్రశాం తంగా సాగిపోవాలని నేను మనసారా కోరు కుంటున్నాను. ఆ బాధ్యత మనిద్దరిమీద వుంది. నీ ఆప్తప్రాణమైన సరోజగారు ఎలా వున్నారు? నీ ఉత్తరాలనిండా ఆవిడ కబుర్లే. ఒకొక్కసారి నాకెంత అసూయగా వుంటుందో తెలుసా? నేను ఇండియా రాగానే ముందు సరోజగారితో పోట్లాడాలి. నీ అనురాగమంతా పూర్తిగా నాకు దక్కకుండా సరోజ భాగం పంచుకున్నందుకు. సరోజ, శంకరాలను అడిగి నట్లు చెప్పు. అత్తయ్యకు మామయ్యకు నా నమస్కృతులందచెయ్యి. నీకు నా....

ఇట్లు

నీ రాజా.

చదవడం ముగించి, "సుజా! నీవు చాలా అదృష్టవంతురాలివే. సాధారణంగా స్టేట్స్ వెళ్ళేవారు అక్కడి ప్రభావానికి, ఆకర్షణకు తమకు తెలియకుండానే దగ్గరవుతారు. శేఖర్ మాత్రం అంత దూరంలో వున్న నిన్నే మనసులో నిలుపుకున్నాడు. యు ఆర్ ఎ లక్కీ గర్ల్" అంది ఆప్యాయంగా సరోజ.

ఆ మాటలకు సుజాత మనసు పులకరించింది.

"సరూ! ఇంక వస్తానే. ప్రొద్దునే వెళ్ళాలని అమ్మ తిడుతుంది" అంది వెళ్ళాలని లేస్తూ.

"ఆఁ సుజా! అన్నట్టు రేపు వెంకటరమణ కోవెలకు వెళ్దాం వస్తావా?"

"ఉదయమా? సరేలే! రేపు నీకోసం పెద్ద త్యాగం చేయాలి. నాకు నమ్మకం లేకపోయినా కేవలం నీ కోసం వస్తాను" అంది సుజాత.

సుజాత వెళ్ళిపోయింది.

* * *

సరోజ సుజాత చిన్ననాటినుండి స్నేహితురాళ్ళు. వాళ్ళ అభిప్రాయాలలో, జీవితాల్లో ఎంతో వ్యత్యాసమున్నా ఇద్దరూ మంచి స్నేహితులు. సరోజ నిండుగా ప్రవహించే నది అయితే గలగల పారే సెలయేరు సుజాత. సరోజ మధ్యతరగతి జీవితానికి ప్రతీక అయిన మోహనరావు ఆరుగురు సంతానంలో పెద్దమ్మాయి అయితే, సుజాత ఆగర్భ శ్రీమంతులయిన రాజారామ్ గారి ఏకైకపుత్రికారత్నం. ఇంటర్ వరకు ఇద్దరుకలసి చదివేరు. తల్లి అనారోగ్య కారణంగా అక్కడితో చదువాపేసి, రెండేళ్ళు ఇంటి బాధ్యతలు నిర్వహించి, అనుకోకుండా సంబంధం కుదరటంతో ఆ వూరిలోనే బి.ఏ. పాసయిగుమాస్తాగా చేస్తున్న శంకరానికి అర్ధాంగిఅయి శంకరంతో తన ఇంటికి వెళ్ళింది సరోజ. చిన్నప్పుడే తల్లి తండ్రులను కోల్పోయిన రాజశేఖరాన్ని దగ్గరకు తీసి, చదువు చెప్పించారు సుజాత తండ్రి రాజారామ్‌గారు. మేనల్లుడి అందం, తెలివితేటలు చూచిన రాజారామ్‌గారు శేఖర్‌ని అల్లుడిగా చేసుకోవాలని మెడిసిన్ చెప్పించారు. చదువవగానే ఫారిన్ ఛాన్స్ రావడంతో, చిన్నప్పటి నుండి అనురాగం పెంచుకున్న సుజాతను తన హృదయంలోనే నిలుపుకుని ఫారిన్ వెళ్ళిపోయాడు రాజశేఖరం. ఫారిన్ వెళ్ళిన మేనల్లుడు ఎలా మారతాడో అని ఒక ప్రక్క భయంగా వున్నా మేనల్లుడిమీద నమ్మకమే ఎక్కువగా వున్న రాజారామ్‌గారు సుజాత చదువుతానననడంతో బి.ఎస్సీ.లో చేర్పించారు సుజాత బి.ఎస్సీ. పూర్తిచేసింది. ఇంకో ఏడాదిలో శేఖర్ వస్తాడు, రాగానే సుజాత, శేఖర్‌ల పెళ్ళి వైభవంగా చేయాలని కలలుకంటున్న రాజారామ్‌గారు మేనల్లుడు ఇంకా త్వరగావస్తాడని తెలిసేసరికి చాలా సంతోషించేరు. సరోజ ఖాళీగావున్న రెండు సంవత్సరాలు మంచి మంచి పుస్తకాలు ఎన్నో చదివింది. ముఖ్యంగా ఆధ్యాత్మిక



ఆకర్షణ

ఓ ఆదివారం.

హైద్రాబాద్ అబిడ్స్‌లో పేవ్‌మెంట్ మీద నిలబడి తదేకంగా ఆకాశంలోకి చూడసాగాడు చొక్కా రావు


చాలామందికి ఆశ్చర్యంవేసింది. అప్రకగా అతని పక్కనచేరి వాళ్ళూపైకి చూడసాగారు

అతనిచుట్టూ ఓ పెద్దగుంపు ఏర్పడింది

అప్పుడుతన వంచీతెరచి పరుకు అమ్మ కానికి బయటపెట్టాడు చొక్కారావు అవి బైనాకులర్స్.

-ఈశ్వరి (హైద్రాబాద్)

హాబీలు —లీలాఅనిత





దూరం

రిజిస్టర్డ్ కవర్ మీద అవసరమైన వాటి కన్నా ఎక్కువ స్టాంప్స్ అంటించింది కమల గమనించిన పోస్టల్ క్లర్క్ ఆ విషయం చెప్పాడామెకు.

"పర్వాలేదు కానీఇది వెళ్ళాల్సిన దాని కన్నా ఎక్కువ దూరం వెళ్ళకుండా చూడండి చాలు" అంది కమల నవ్వి.

-ఈశ్వరి (హైద్రాబాద్)

గ్రంథాలు ఎక్కువ చదివింది. రోజూ కలుసుకోకుండా వుండలేరు సరోజ, సుజాతలు.

* * *

చీకటి తెరలు తొలగించుకుని, తెల్లని వెలుగు కిరణాలు. బయటకు వస్తున్నాయి: అంతవరకు చీకటి ప్రభావంలో అదృశ్యంగా దాక్కునివున్న ప్రకృతి తన అందాలను క్రమంగా బహిర్గత పరుస్తున్నది.

దైవదర్శనంచేసుకుని కోవెలనుండి తిరిగి వస్తున్నారు సరోజ, సుజాత. సుజాతనులేపి తీసుకురావడం ఎంతో కష్టమయింది సరోజకు

ఆవలిస్తూ అంటున్నది సుజాత "ఏమిటో ప్రొద్దున్నే ఇంత కష్టపడిరాకపోతేనేం గుడికి? నీ బలవంతంమీదవచ్చాను కాని లేకపోతే వెచ్చగా కప్పుకుని పడుకుని వుందును. ఏమైనా గాని ఈ ప్రభాతవేళ ప్రకృతిమాత్రం అందంగా వుంది" అంది చుటూచూస్తూ.

"నీవుకూడ ప్రకృతిలో ఒక అంతర్భాగానివే సుజా! ప్రకృతిలో ఒక భాగమయిన నీవు ప్రకృతిమాత ప్రభావానికి పరవశం చెందడంలో వింతలేదు" అంది సరోజ.

"అయితే కనపడుతున్న ప్రకృతినే ఆరాధించవచ్చునుగా. కనపడని ఆ దేవుని కొలచేకన్నా?"

"దేవుడు కనపడడు అంటున్నావు. మరి మనంరోజూ అనుభవించేవన్నీ మనకు కనబడుతున్నాయా?" అంది సరోజ.

"అంటే :"

చూడు విద్యుచ్ఛక్తి మనకు కనపడుతుందా? కనపడదు కాని దానిశక్తివలన వెలిగే దీపాలను అనుభవిస్తున్నాం

సినిమా చూస్తున్నామనుకో అందులో లీవ మవుతాము ఫలానాహీరో, బాగా చేసాడని లేక పోతే బాగాలేదని వాదించుకుంటాంకాని మనకు ఆ సినిమా చూపిస్తున్న వ్యక్తి మన దృష్టిలోకి రాడు

విశ్వం జడ చేతన స్థితిలోవుంటుంది. దీని కంతకూ ఆత్మే ఆధారం. అంటే దైవమే ఆధారం. దైవం మనకంటికి కనపడదు, కాని అనుభవానికి అందుదాటులో వుంటుంది.

ఎంత గొప్ప సర్జనయినా, విరిగిన ఎముకను దగ్గరకుచేర్చి కట్టుకడతాడు. మందులిస్తాడు కాని ఎముక ఎలా అతుక్కుంటుంది? అతుక్కోవటం దాని సహజగుణం. ఒక శక్తి ప్రేరణవలన ఆసహజత్వం రూపొందింది"

"ఎంతసేపూ దేవుడున్నాడంటావు. దేవుడే వుంటే ఇన్ని కష్టాలెందుకు? తనభక్తులు కష్టాలు పడుతుంటే చూస్తూ వూరుకుంటాడెందుకు. పాపంచేసే వాళ్ళను శిక్షించవచ్చును కదా?"

"కష్టాలే లేకపోతే సుఖాలకర్థం ఏముంది? కష్టసుఖాలు వెలుగునీడల వంటివి. ఒకరికి కష్టాలెక్కువ. మరొక్కరికి సుఖాలెక్కువ అనుకోవడం వట్టిభ్రమ. ప్రకృతిలో సమష్టి దృష్టితప్ప వ్యక్తిగత దృష్టిలేదు. కర్మ ఫలితాలనుబట్టి కష్టసుఖాలు ఏర్పడతాయని కొందరంటారు. అది వట్టి మిథ్యావాదమని వాదించే నీబోటివారు. మానవులందరు ఒకేఒక పదార్థరాశి. కష్టసుఖాలు అందరు అనుభవించవలసిందే. ఒక్కరికే పరిమితంకాదు. మనం పుట్టడం, గిట్టడం ఎంతసత్యమో, ఈ కష్టసుఖాలు అనుభవించడంకూడా అంతేనని గ్రహించాలి. ఇంక దుర్మార్గులను శిక్షించడం అని కదూ అన్నావు. మనంచేసే పాపపుణ్యా





ఆంధ్రప్రదేశ్‌లో డీలరు :

హైదరాబాదు ; బ్రైవెల్ కార్పొరేషన్, నాంపల్లి స్టేషన్‌రోడ్. యునైటెడ్ సేల్స్ ఎంపోరియమ్ చిక్కడపల్లి. యునైటెడ్ఎంపోరియమ్ దిల్‌సుఖ్‌నగర్, యూనివర్సల్ ఎలక్ట్రానిక్స్, లకడీకాపూల్. దుర్గా ఏజన్సీస్, అమీర్‌పేట దక్కన్ ఎలక్ట్రిక్ స్టోర్స్, కోఠి, జమున ఎలక్ట్రికల్స్, తిలక్‌రోడ్, పద్మా ఎలక్ట్రిక్ ఏజన్సీస్. నల్లకుంట ప్రోగ్రెసివ్ ప్రమోటర్స్. నల్లకుంట శ్రీ శ్రీనివాసా ఎలక్ట్రికల్స్, నాంపల్లి స్క్వేర్.

సికింద్రాబాదు ; త్రిభువన్ ఎంటర్‌ప్రైసెస్, ఘాస్మండీ క్రాస్‌రోడ్, శ్యామ్ ఏజన్సీస్. ఆర్.పి.రోడ్ స్వస్తిక్ కమర్షియల్ కార్పొరేషన్, ఆర్.పి రోడ్, అరిహంత్ ఏజన్సీస్, ఎం.జి రోడ్. శ్రీప్రతాప్ ఎంటర్‌ప్రైసెస్, సికింద్రాబాదు స్టేషన్‌రోడ్, పవన్ స్టీలు ఫర్నిచర్. ఎస్.డి హెచ్ రోడ్, కరీంనగర్ సలీల రిఫ్రిజిరేటర్ అండ్ ఎలక్ట్రికల్స్, నిజామాబాదు. విజయవాచ్ కంపెనీ, మెయిన్‌బజార్. ఏలూరు. కల్పనా ఎంపోరియమ్, కాకినాడ ఈస్ట్‌కోస్ట్ ఏజన్సీస్, దాబాగార్డెన్స్. విశాఖపట్నం

లకు ఫలితం ఇక్కడే అనుభవిస్తాము. నరకం అన్నదివేరే ఎక్కడోలేదు"

ఇంతలో ముందుగా సుజాతఇల్లు రావడంతో సుజాతను అక్కడ వదిలి వెళ్ళిపోయింది

* * *

కాలప్రభావం వల్ల మనుషులలో మార్పు కలుగుతుంది. మనం అసంభవం అనుకున్నదే సంభవం కావచ్చు.

సుజాత ఇది వరకటికన్నా చాలా మారింది. ఇది ఈ స్వల్ప వ్యవధిలో కలిగినమార్పుకాదు. సుజాతమీద సరోజ ప్రభావం చాలాపడింది. తన సిద్ధాంతాలు తనకు వున్నా సరోజ మాటలుకూడా మనసుకు పట్టించుకుని బాగా ఆలోచించేది. సుజాతది ఉద్వేగ ప్రకృతి. ప్రతి చిన్న దానికి అమితంగా బాధపడుతూ వుండేది. సుజాతకు సరోజను చూస్తే చాలా ఆశ్చర్యంగా వుండేది. దేనికీ చలించని మన స్తత్వం ఎలా అబ్బిందని సరోజ వాళ్ళమ్మ గారు పోయినప్పుడు మిగతా పిల్లలలా ఏడ్చి రాగాలు పెట్టలేదు. నిర్వికారంగా అలాకూర్చుండి పోయింది. తనకెంతో ఇష్టమయిన చదువు ఆపేయవలసి వచ్చినపుడు కూడ నిర్వికారంగా వుండగలిగింది. తనకు అవకాశం వున్నంత వరకు మాత్రమే పుస్తకాలు చదవడం బాగా అలవాటు చేసుకుంది. తన సహాయం కూడ స్వీకరించలేదు. అలా కష్టసుఖాలకతీతంగా వుండగలగడం గొప్పవరం. ఆ ఆకర్షణకు లొంగిన సుజాత తన మనసుకూడ పటిష్టం చేసుకోవాలని నిర్ణయించుకుంది. తను అనుకున్నది సాధించాలనే పట్టుదల సుజాతకు చిన్న నాటినుండి వుంది. ఆ పట్టుదలతోనే సరోజ చెప్పినట్టుగా ముందు విగ్రహాలను ఎదురుగా పెట్టుకుని ధ్యానించడం అలవాటు చేసుకుంది

మొదట్లో తన పూజా అనుభవం జ్ఞాపకం వచ్చి సుజాతకు నవ్వువచ్చింది. మొదటిరోజు చన్నీళ్ళు స్నానం చేసివచ్చి దేవునికెదురుగా కూర్చుని సుప్రభాతంచదువాలనుకున్న సుజాత నోటినుండి "చలివేస్తుందీ కారికేస్తుంది" అనే సినిమా పాట వణకుతూ బైటకు వచ్చింది. చెంపలు వాయించుకుని కళ్ళు మూసుకుంది దైవధ్యానం చేద్దామని. మూసుకున్న కళ్ళకు ఎదురుగా శేఖర్ కనిపించాడు తనను కౌగిలిలోకి తీసుకున్నట్టుగా. వులిక్కిపడి కళ్ళు తెరచింది. ఇంక ఆ రోజుకుఏకాగ్రత కుదరలేదు.

కాని క్రమంగా తన మనసును లొంగదీసుకుంది. ఇప్పుడు దేవుడి పటానికి నమస్కరించవలసిన అవసరం లేకుండానే కళ్ళు మూసుకుని కొద్ది నిముషాలు మనసును ఏకాగ్రతగా నిలపగలుగుతుంది.

* * *

ఒక రోజు కోటికాంతుల వెలుగు ముఖాన ప్రతిబింబిస్తుండగా వచ్చి చెప్పింది సుజాత. రెండు రోజులలో శేఖర్ వస్తున్నట్లు.

సరోజ కూడ ఎంతో సంతోషించింది ఆ వార్త వినగానే. కాని మనం అనుకున్నట్లుగా అన్నీ జరగవు. విధి చేతిలో మానవులు ఎప్పుడు కీలుబొమ్మలే. పిడుగులాంటి వార్త వినవలసి వచ్చింది సరోజకు. సుజాత వాళ్ళ బావ వస్తున్న ప్లేను మార్గమధ్యంలో కూలిపోయిందని. ప్రయాణీకులందరు మరణించారని వార్త అందింది

కష్టసుఖాలకతీతంగా వుండడానికి అలవాటు పడ్డ సరోజకూడా ఈ వార్తవిని తట్టుకోలేకపోయింది. ఆ వార్తవిని ఎంతోసేపు దుఃఖించింది. అసలే సుజాత సున్నితమనస్కురాలు ఈ దుఃఖానికి ఎలా తట్టుకుంటుందో అని బాధపడుతూ. సుజాత చూడటానికి గుండె రాయి చేసుకుని వెళ్ళింది.

క్రింద ఎవరెవరో వున్నారు. సుజాత తల్లి దగ్గర కొందరు ఆడవాళ్ళు కూర్చుని ఓదారుస్తున్నారు. సరోజను చూడగానే జానకమ్మ "సరోజా! కాస్త నీవువెళ్ళి సుజాతకు ధైర్యం చెప్పమ్మా అది ఎవరినీ రానీయకుండా, ఒక్కర్తీ కూర్చునివుంది పైన తనగదిలో. ఇంకా ఇక్కడకు అదృష్టవంతులం, ఆ మూడుముళ్ళు



పెళ్ళిచేసుకో

"రోజూ నన్ను పెళ్ళి చేసుకొమ్మని వందసార్లయినా అంటున్నారు." విసుగ్గా చెప్పింది వరలక్ష్మి వరహాలరావుతో.

"ఎవరువాళ్ళు? చెప్పు డొక్కచీరేస్తాను" కోపంగా అన్నాడు వరహాలరావు

"ఇంకెవరు. మా అమ్మా నాన్నే..." అసలు సంగతి చెప్పేసింది వరలక్ష్మి.

-వి. సత్యశేఖర్ (నెల్లూరు)

పడలేదు. పడినతరువాత ఇలా జరిగితే సుజాత బ్రతుకు ఏమవును" అంది ముక్కుచీదుతూ.

సుజాత, శేఖర్ల అనుబంధం తెలిసికూడ ఆమాట ఎలా అనగలిగిందా అని బాధపడింది సరోజ. మెల్లెక్కి సుజాతగదిని చేరుకుంది.

మంచంమీద కూర్చుని మోకాళ్ళచుట్టూ చేతులు పెనవేసి అలా శూన్యంలోకి చూస్తూ కూర్చునివుంది సుజాత.

సరోజ కంటికి మూర్తీభవించిన శోక దేవతలా కనపడింది. ఇంక ఆగలేక "సుజా" అని పిలుస్తూ, తొందరగ వెళ్ళి సుజాతను చుట్టేసింది

ఏడుస్తూ అంటున్నది "సరోజ! సుజా నీవన్నమాటలే నిజం. దేవుడు లేడు. నిజంగా ఆ పాపిష్టిదేవుడులేడు. దేవుదేవుంటే నా సుజాకింత కష్టం. కలిగించడు. హృదయంలేని బండ. ఆబండకే నేవిన్నాళ్ళు పూజలుచేసాను"

విరక్తిగా నవ్వింది సుజాత. "సరూ! ఆవేశంతో దేవుని దూషించకు. నీవేకదూ అంటూ వుంటావు కష్టసుఖాలు మనిషి జీవితంలో ఒక భాగమని. వాటిని తప్పించుకునేశక్తి మనకు లేదని, కాని సాధనలో వీటికి చలించని మనస్తత్వం సాధించవచ్చుని. అటువంటి నీవేనా నాకు ధైర్యం చెప్పవలసినదిపోయి ఇన్నాళ్ళు నీవు పొందిన సాధనను వ్యర్థం చేసుకుంటున్నావు. కాని సరూ! చిత్రంగా వుంది కదూ నా నాస్తికురాలు ఆస్తికురాలైంది. ఆస్తికురాలేమో నాస్తికురాలైంది. సరూ! బావ ఎక్కడకీ వెళ్ళలేదు. నా హృదయంలో దేవుడుగామారి నా పూజలందుకుంటూ వుంటాడు" అంటూ ఇంతవరకు బిగపట్టుకుని వున్న దుఃఖం సరోజ సమక్షంలో అశ్రువులుగామారి ధారగాకారుతూవుంటే కన్నీళ్ళలోనే జీవంలేని నవ్వు నవ్వింది.


నూతన నటీనటులకు క్రొత్త అవకాశం

లక్ష్మీరమణ మూవీస్ పతాకంపై శ్రీ నరేంద్రనాథ్ నిర్మిస్తున్న తెలుగు రంగుల చిత్రంలో నటించుటకు నూతన నటీనటులు కావలెను. 16 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారుమాత్రమే ఈ క్రింది చిరునామావద్ద సంప్రదించండి.

లక్ష్మీ రమణ మూవీస్

ఇంటి నెం. 2-2-647/234/2, సెంట్రల్ ఎక్సయిజ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట, న్యూ నల్లకుంట, హైదరాబాదు-500013.